ప్రజాశక్తి
ఆదివారం 23 జులై 2023
5
అనంతపురం

తాడిపత్రి నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర టిడిపిలో ముసలం

◆ ఈరన్న, తిప్పేస్వామిల మధ్య పెరిగిన గ్రూపు తగాదాలు

◆ పరిశీలకుడు సైతం పట్టించుకోవడం లేదని ఈరన్న ఆరోపణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో అంతర్గతంగా కొనసాగుతున్న గ్రూపు రాజకీయాలు ఇప్పుడు తెరపైకి వచ్చేశాయి. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య పోరు బాహాటంగానే సాగుతోంది. ఎస్సీ రిజర్వు నియోజకవర్గమైన మడకశిరలో ఇద్దరు నేతల మధ్య సాగుతున్న పోరు క్షేత్ర స్థాయి కార్యకర్తల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమిని చవిచూసినా నేతలు గుణపాఠాలు నేర్వలేదన్న విమర్శలను సొంత పార్టీ నేతలే చేస్తుండటం గమనార్హం. శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే ఈరన్న కొన్ని ఆరోపణలు చేయడం చర్చనీయాంశం అవుతున్నాయి. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తనను అణచివేసే చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా నియోజకవర్గ పరిశీలకుడిగా వచ్చిన పార్థసారధి రెడ్డి సైతం తనను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తన అనుయాయుల ద్వారా ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ అంశంతో ఇద్దరి మధ్య పోరు బాహాటమైనట్టయింది. వాస్తవానికి తిప్పేస్వామి, ఈరన్నల మధ్య ముందనుంచి గ్రూపు తగాదాలు నడుస్తున్నాయి. ఈరన్న ముందు నుంచి తెలుగుదేశం పార్టీలో ఉండగా తిప్పేస్వామి 2014లో రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెసు పార్టీ దెబ్బతిన్నాక తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్సీగానూ పనిచేస్తూ వచ్చారు. ఈయనకు ముందు నుంచి మడకశిర నియోజకవర్గంపై మంచి పట్టుంది. 2009 నియోజకవర్గాల పునర్విభజన వరకు ఈ నియోజకవర్గం నుంచి రఘువీరారెడ్డి కాంగ్రెసు తరుపున బరిలో ఉండేవారు. అప్పుడు ఆయన అనుయాయుడిగా తిప్పేస్వామికి ఈ నియోజకవర్గంపై మంచి పట్టుంది. ఆ తరువాత 2009లో ఎస్సీకి రిజర్వు అయ్యాక కాంగ్రెసు పార్టీ తరుపున సుధాకర్ గెలుపొందారు. ఆయనున్నా తిప్పేస్వామే ముఖ్యమైన వ్యవహారాలు చక్కబెట్టేవారు. అయితే 2014లో రాష్ట్రం విడిపోయాక కాంగ్రెస్ దెబ్బతిన్నాక తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో అక్కడ ఈరన్న గెలుపొందారు. ఈరన్న ముందు నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులుగా ఉంటూ వచ్చారు. పార్టీలో సౌమ్యుడిగా ముద్ర ఉంది. తొలిసారిగా ఆయన పోటీ చేసి గెలుపొందారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన తిప్పేస్వామి, కొత్తగా ఎమ్మెల్యే అయిన ఈరన్నల మధ్య సఖ్యత కుదరలేదు. నియోజకవర్గంపై మాట చెల్లుబాటు విషయాల్లో తేడాలొస్తూనే ఉన్నాయి. ఇవి 2019 ఎన్నికల్లోనూ స్పష్టంగా కనిపించింది. ఆ ఎన్నికల్లో పార్టీ ఓటమి తరువాతనైనా ఇద్దరి మధ్య సఖ్యత కుదిరి పార్టీ అభివృద్ధి పనిచేస్తారని ఆ పార్టీ శ్రేణులు భావించాయి. ఎందుకంటే ఎస్సీ రిజర్వు నియోజకర్గం కావడంతో టిక్కెట్టు అక్కడ ఆశించడానికి తిప్పేస్వామికి వీల్లేదు. ఈ నేపథ్యంలో ఆయన ఈరన్నను కలుపుకుని ముందుకు పోతారని భావించారు. కాని అటువంటిది జరగకపోగా మరింతగా విభేదాలు పెరుగుతుండటం చర్చనీయాంశం అవుతున్నాయి. ఒకవైపు అధికార పార్టీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై ఆ పార్టీలోనే తీవ్రమైన వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకునే స్థితిలో తెలుగుదేశం పార్టీలో లేదన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాల నుంచే వ్యక్తమవుతోంది. వ్యక్తిగతమైన ప్రతిష్టల వల్ల వచ్చే అవకాశాన్ని జారవిడుచకునే విధంగా టిడిపి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులే బాహాటంగా చెబుతుండటం గమనార్హం.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధే ధ్యేయంగా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం నాడు తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డు వైపు ఉన్న ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో తాడిపత్రి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ యం.గౌతమి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, ఎస్పీ కంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నో మంచి అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ నియోజకవర్గం అభివద్ధి పథంలో నడపాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివద్ధిపై ప్రత్యేక దష్టిని సారించామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతిపాదించిన పనులు, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందే దిశగా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు సమావేశంలో తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జిల్లా అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆయా నియోజకవర్గాల వారిగా అభివద్ధి పనులు పూర్తిస్థాయిలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. ఆయా మండలాల పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆర్డీవో మధుసూదన్‌తో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ

తాడిపత్రి పట్టణంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో 85 మంది లబ్ధిదారులకు వీటిని అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ గౌతమి, జిల్లాపరిషత్ ఛైర్‌పపర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు.

కొత్తగా 1.67 లక్షల రేషన్ కార్డులు

సెప్టెంబర్ నుంచి గోధుమపిండి పంపిణీ

పౌర సరఫరాల రాష్ట్ర కమిషనర్ అరుణ్ కుమార్

ప్రజాశక్తి-రాయదుర్గం

విలేకరులతో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 1.67 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన రాయదుర్గం పట్టణంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. రాయదుర్గం మండలం 74-ఉడేగోళం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్నీ పరిశీలించారు. అనంతరం రాయదుర్గంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 1.67 కోట్ల రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. చౌక దుకాణాల ద్వారా ప్రస్తుతం నాణ్యమైన సన్న బియ్యం, రాగులు సరఫరా చేస్తున్నామని, సెప్టెంబర్ నెల నుంచి ఒక్కో రేషన్ కార్డుకు కిలో చొప్పున గోధుమపిండి కూడా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వీటి ద్వారా 34 లక్షల రేషన్ కార్డుదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మార్కెట్లో కందిపప్పు అధిక ధరలు ఉన్న నేపథ్యంలో చౌక దుకాణాల ద్వారా కందిపప్పు పంపిణీ చేసే ఉద్దేశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధనమిస్తూ సమయానికి కంది పంట దిగుబడి రాలేకపోయినందుకు కందిపప్పు కొనుగోలు చేయలేదన్నారు. ఈ ఏడాది లక్ష టన్నుల కందిపప్పును నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటను రైతుల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో నిశాంత్ రెడ్డి, రాయదుర్గం తహశీల్దార్ మారుతి, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ, గహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి : విప్ కాపు

ప్రజాశక్తి-గుమ్మఘట్ట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతోందని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రంగసముద్రం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమ్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు 610 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నయవంచన చేశారన్నారు. అదే జగన్ తన పాదయాత్రలో చేసిన హామీలను అధికారంలోకి వచ్చాక 98శాతం అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ కాపు భారతి, ఎంపిపి భవాని, జడ్‌పిటిసి పిఎస్ మహేష్, వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ బ్రహ్మయ్య, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గౌని కాంతారెడ్డి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, రాజమోహన్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణభూమి ఎరువుల తయారీ కేంద్రం తనిఖీ

శింగనమల : మండల పరిధిలోని చక్రాయపేటలో ఉన్న స్వర్ణభూమి ఎరువుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులు పరిశీలించి, స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్‌లో ఎరువుల పరిశీలన విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ బాలానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల ల్యాబ్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

డ్రెయినేజీ నీటిలోనే వెళ్తున్న వాహనాలు

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

వెదజల్లుతున్న దుర్గంధం

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

రుద్రంపేట పంచాయతీ పరిధిలోని కక్కలపల్లికి వెళ్లే రహదారిలో డ్రెయినేజీ నీరు ఏరులైపారుతోంది. అనంతపురం నుంచి కనగానపల్లికి వెళ్లే ఈ రహదారిలో నిత్యం ప్రయాణికులు, సచివాలయ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా టమోటా మండీలు ఉండటంతో జిల్లావ్యాప్తంగా ఉన్న రైతులు, సరఫరా చేసే వాహనాలు వెళ్తుంటాయి. ఇలాంటి దారిలో పలు ఇళ్లలోని డ్రెయినేజీ నీటితోపాటు నగరంలోని ఓ ప్రముఖ ఆస్పత్రికి చెందిన మురికినీరు ఏరులై పారుతుండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో రోగాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ నీటిని రోడ్డుపైకి రాకుండా సజావుగా వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పంటల సాగుపై రైతులకు శిక్షణ

బుక్కరాయసముద్రం : ప్రధాన పంటల సాగుపై మండలంలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. వేరుశనగ, మామిడి, కంది, పెసర, వరి, చీనీ, నిమ్మ పంటల సాగుపై శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా వివిధ పంటల్లో మెళకువలు, ముందస్తు చర్యలలను కృషి విజ్ఞాన కేంద్రం, కదిరి పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లేశ్వరి, సుధారాణి, కిషోర్‌రెడ్డి, 125 మంది రైతులు పాల్గొన్నారు.

గూగూడులో కొలువుదీరిన కుళ్లాయిస్వామి

ప్రజాశక్తి-నార్పల

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన కుళ్లాయిస్వామి శనివారం ఆలయంలో కొలువుదీరారు. ఆలయ అర్చకులు హుస్సేనప్ప ఆలయంలో పెట్టెలో భద్రపరిచిన కుళ్లాయిస్వామిని అత్తరు, పన్నీరు, పట్టువస్త్రాలతో అలంకరించి కొలువుదీర్చారు. ఆదివారం నుంచి నిత్యపూజ నివేదన కార్యక్రమం ఉంటుందని అర్చకులు తెలిపారు. కుళ్లాయిస్వామి కొలువుదీరడంతో శనివారం నుంచి భక్తుల తాకిడి అధికమైందని, ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారిణి శోభ తెలిపారు

ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను డివిజనల్ పంచాయతీ అధికారిణి సుమన జయంతి, ఎంపిడిఒ దివాకర్‌తో కలిసి పరిశీలించారు. ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం పనులు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, శ్రీనివాసులు, శ్రీహర్ష, ఆదినారాయణ, కుళ్లాయిస్వామి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు మధు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న హింస

చర్చావేదికలో పాల్గొన్న మహిళా సంఘాల ప్రతినిధులు

నిందితులకు శిక్షలు పడేలా చట్టాలను మార్చాలి

కేంద్రం తీరుతోనే మణిపూర్ దారుణ ఘటన

ఐద్వా చర్చా వేదికలో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమాజంలో మహిళలపై రోజుకురోజుకు హింస, దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరుగిపోతున్నాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. 'మహిళలపై హింస – పరిష్కార మార్గాలు' అనే అంశంపై ఐద్వా ఆధ్వర్యంలో శనివారం స్థానిక జెవివి జిల్లా కార్యాలయంలో చర్చా వేదిక నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన చర్చా వేదికలో జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన, లలిత కళాపరిషత్ కార్యదర్శి పద్మజ, రచయిత్రి దీవెన, ఐఎంఎ డాక్టర్ సుమన గోపిచంద్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు శశికళ, రాధాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ సమాజంలో మహిళలపై రకరకాల పద్ధతిలో హింస జరుగుతోందన్నారు. భ్రూణ హత్యలు మొదలుకుని చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధ మహిళల వరకు హింసకు హత్యలకు గురువుతున్నారని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగంలో వయసు ఆధారంగా వినియోగించేలా నిబంధనలు తీసుకురావాలన్నారు. మణిపూర్ సంఘటనకు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణం అన్నారు. ఒక వర్గానికి రిజర్వేషన్ కల్పించేందుకు జరిపిన చర్చలు నేడు రెండు మతాల మధ్య ఘర్షణగా మారిపోయిందని చెప్పారు. అక్కడ మహిళలు అమానవీయమైన చర్యలకు గురయ్యారని తెలిపారు. ఎల్‌కెపి కార్యదర్శి పద్మజ మాట్లాడుతూ మహిళలపై హింస కేసుల్లో అనేకమైనవి కోర్టు తీర్పు రాకుండానే రాజీమార్గాలతో సరిపెట్టే పరిస్థితి నెలకొందన్నారు. అలాంటప్పుడు దోషులకు ఎలా శిక్ష పడుతుందని ప్రశ్నించారు. నిందితులకు కఠినంగా తక్షణమే శిక్ష పడేలా చట్టాల్లో మార్పు రావాలన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మణిపూర్ సంఘటన దేశ చరిత్రలో మాయనిమచ్చ అన్నారు. మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటనలు చోటు చేసుకున్నాయని చెప్పారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి, అత్యాచారం చేయడం ఘటన చూస్తే దేశం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళా రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర వాప్తంగా మహిళా జాతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి శ్రీకాకుళం నుంచి ఒక జాతా, హిందూపురం నుంచి మరొక మహిళా జాతా ప్రారంభం అవుతుందన్నారు. ఆగస్టు 8వ తేదిన విజయవాడలో భారీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 2, 3వ తేదీల్లో జిల్లాలో మహిళా జాతా ఉంటుందని మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మహిళలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఐఎంఎ సుమన గోపిచంద్ మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలల్లో బ్యాడ్ టచ్, గుడ్ టచ్ వంటి అంశాలపై చైతన్యం కల్పించి వారిలో సమాజం పట్ల అవగాహన కల్పించాలన్నారు. రెడ్స్ అనిత మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ, ప్రజానాట్య మండలి క్రిష్ణవేణి, మహిళా సమాఖ్య పార్వతిప్రసాద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి యుగంధర్

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి యుగంధర్

ప్రజాశక్తి-ఆత్మకూరు

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి యుగంధర్ సూచించారు. శనివారం మండల పరధిలోని తలుపూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, జ్వరాల సర్వే, అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం, ఆరోగ్య స్థితి, పర్యవేక్షణపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫ్రైడే డ్రైడే నిర్వహించి దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి అబేట్ ద్రావణం పిచికారీ, ఫాగింగ్ చేయాలని సూచించారు. అలాగే ప్రతినెలా గ్రామీణ పారిశుధ్య కమిటీ సమావేశాలు నిర్వహించి దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో అన్నిరకాల ఆరోగ్య సేవలు, ఫ్యామిలీ డాక్టర్ విధానంలో అనుమానిత రోగులు ఉంటే వారికి డాక్టర్‌తో పరీక్షలు చేయించి చికిత్స అందించాలన్నారు. కంటి వెలుగు కింద కంటి సమస్యలు ఉన్నవారికి అవసరమైన శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దయాకర్, సిహెచ్ఒ శమీమ్ తారా, పిహెచ్ఎన్ తొలిసమ్మ, సూపర్‌వైజరు వెంకటరత్నమ్మ, ఎఎన్ఎం, ఆశా, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలగాలి

కేంద్ర బృందం సభ్యుడు బాలచంద్ర

ప్రజాశక్తి-బెలుగుప్ప

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేంద్ర బృందం సభ్యుడు బాలచంద్ర

పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలిగి వారి సమస్యలు పరిష్కరించాలని కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేంద్ర బృందం సభ్యుడు బాలచంద్ర సూచించారు. శనివారం మండల కేంద్రంలోని బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉత్తమ పోలీస్‌స్టేషన్ల గుర్తింపు, జాతీయస్థాయి ర్యాంకింగ్ ప్రకటన కోసం తాము పర్యటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సీఐ శేఖర్, ఎస్ఐ రామకృష్ణయ్య, ఎఎస్ఐలు రామదాసు, దేవదాసు, జమేదారులు బాలనరసింహులు, మల్లికార్జున, పోలీసులు ఖాసీంబాషా, నాగరాజు, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

తప్పులు సరిదిద్దేరా..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాబోయేది ఎన్నికల సమయం కావడంతో ఓటర్ల జాబితాపై పెద్ద కసరత్తే కొనసాగుతోంది. బోగస్ ఓటర్లను అధికార పార్టీ పెద్దఎత్తున చేర్చిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో వలంటీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ముందు నుంచి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని ఓటర్ల జాబితా తయారీలో భాగస్వాములు చేయకుండా తయారు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు క్షేత్ర స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టింది. ఈనెల 21వ తేది నుంచి నెల రోజుల పాటు ఓటర్ల జాబితా సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టింది. బూత్ లెవల్ అధికారులతో మొత్తం ఇంటింటికీ ఓటర్ల జాబితాను పరిశీలించి తప్పిదాలేమైనా ఉంటే సరిచేయాలని నిర్ణయించారు. అయితే ఆచరణలో ఇది ఎంత మేరకు పకడ్బందీగా అమలు జరుగుతుందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. అనంతపురం జిల్లా వరకు చూస్తే ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో 19.38 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 9.68 లక్షల మంది పురుషులు, 9.68 లక్షల మంది మహిళలు, 224 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 2197 మంది బిఎల్‌ఓలు తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చేరియాల్సి ఉంటుంది. ఇందులోనూ ఏవైనా సమస్యలుంటే తెలియజేయాలని ప్రారంభానికి ముందే రాజకీయ నాయకులను కోరారు. అయితే ఇది ప్రారంభానికి ముందే జిల్లాలోని అధికారపార్టీ నేతలూ ప్రత్యేకంగా రహస్య సమావేశాలు నిర్వహించారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఓట్లు తొలగించారంటూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉన్నతాధికారలకు ఆదేశించడం, ఎన్నికల ఉన్నతాధికారే జిల్లాకు వచ్చి విచారించిన సందర్భమూ ఉంది. అనంతరం కొంతమంది సిబ్బందిపై వేటు కూడా వేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరుగుతున్న ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి జాగ్రత్తలు సిబ్బంది పాటిస్తారన్నది చూడాల్సి ఉంది. ఇకపోతే ఈ వారంలో అధికారపార్టీ ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా ఇంఛార్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాలో శనివారం నుంచి పర్యటన ప్రారంభించారు. ఈ పర్యటనలో రోజుకొక నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తారు. ఇందులో జిల్లా ఉన్నతాధికారులందరూ సమావేశమై నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారాలను అక్కడే సూచిస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో సమీక్షలను ఇంచార్జీలు జరిపన దాఖలాల్లేవు. ఏదైనా ఉంటే జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించేవారు. అందులో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొని ఏదైనా సమస్యలుంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవారు. కాని తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో జరుపుడం అది కూడా ఎన్నికలు సమీస్తున్న సమయంలో జరపుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఇదంతా ఎన్నికల కసరత్తులో భాగంగానే సాగుతోందన్నది స్పష్టమవుతోంది. ప్రతిపక్ష పార్టీ నాయకులు సమస్యలను ముందుకు తీసుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఈపాస్‌తోనే ఎరువులు విక్రయించాలి

వ్యవసాయ అధికారి పెన్నయ్య

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య

విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరులో ఉన్న సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రంలో ఈపాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆదేశించారు. శనివారం సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఎరువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన ఎరువులను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఈపాస్ ద్వారా అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. ఒకవేళ అధిక ధరలకు అమ్మినట్లు రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పాల్తూరు, కరకముక్కల, హావలిగి గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాలను సందర్శించి సంబంధిత అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు భరోసా సిబ్బంది సకాలంలో విధులకు హాజరై రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే పిఎం కిసాన్‌కు సంబంధించి వీలైనంత త్వరలో ఇకెవైసి పూర్తి చేయాలని సూచించారు. ఇకపోతే ఇప్పటి వరకూ మండల వ్యాప్తంగా 2002 మంది కౌలు రైతులు ఉన్నట్లు గుర్తించారని సూచించారు. కౌలు రైతులకు సంబంధించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సిసిఆర్‌సి కార్డులను ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది ముత్యాలు, మెర్సీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అనంతపురం : మరమ్మతుల కారణంగా నగరంలోని పలుప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డిఇఇ కుళ్లాయప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బళ్లారి రోడ్డు ఎస్ఎస్‌లో 33 కెవి బ్రేకర్ల భర్తీ కారణంగా డి5 విభాగంలో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. దీంతో నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆంజనేయనగర్, తపోవనం, సోమనాథ్‌నగర్, ప్రశాంతి నగర్, కళ్యాణదుర్గం రోడ్డు, జనశక్తి నగర్ ఎక్స్‌టెన్షన్, కాలనీ, సిండికేట్ నగర్, రాచనపల్లి, ఇందిరమ్మ కాలనీ, 1 నుంచి 6వ రోడ్డు వరకూ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకూ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు

అనంతపురం : పెద్దపప్పూరు మండలంలో అమ్మలదిన్నె నరసాపురం జిల్లా పరిషత్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ గోవింద్, పీడీలు సమీరా, రామాంజినమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన నందిని, హార్షిణి, షబానా, నేహా, నాగమైత్రి, నిహారిక, యమున, శ్రీహరిణి, వైష్ణవి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు తమిళనాడులోని ఈరోడ్డులో జరుగనున్న అసోసియేషన్ జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

విద్యా కమిటీ ఛైర్మన్ మృతికి సంతాపం

గుత్తి : మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన విద్యా కమిటీ ఛైర్మన్, వైసిపి కార్యకర్త టి.రంగనాయకులు మృతికి స్థానిక వైసిపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రంగనాయకులు శనివారం ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు, వైసిపి యువ నేత మంజునాథరెడ్డి గ్రామానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి.గోవర్ధన్‌రెడ్డి, నాయకులు వై.సుభాష్‌రెడ్డి, వై.రామసుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి, కౌన్సిలర్ వి.వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

జనసేనను ఆదరించండి..

అనంతపురం : జనసేన పార్టీని ఆదరిస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ తెలిపారు. శనివారం సాయంత్రం నగరంలోని 2వ డివిజన్‌లో ఉన్న బిందెల కాలనీలో జనసేన జయభేరి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు స్థానికులు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌ను ఆశీర్వదిస్తే అన్ని విధాలుగా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. అలాగే పలువురు కాలనీవాసులు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం 30 కుటుంబాలు జనసేనలో చేరాయి.

పక్కాగా ఓటరు జాబితా

పుట్లూరు : ప్రతి ఇంటికీ వెళ్లి ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను తయారు చేయాలని తహశీల్దార్ మోహన్‌కుమార్ సంబంధిత బిఎల్‌ఒలను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్‌ఒల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఎల్‌ఓ ఇంటింటికీ వెళ్లి ఓటరు కార్డులో తప్పులు ఉన్నా, ఎవరైనా చనిపోయినా, ఓటుహక్కు కోసం కొత్తవారు ఉన్నా గుర్తించాలన్నారు. చనిపోయిన వారి పేర్లను తీసివేసి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, ఎన్నికల సిబ్బంది, బిఎల్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

కెసి నారాయణకు నివాళి

ప్రజాశక్తి-గుంతకల్లు


కెసి నారాయణకు నివాళులర్పిస్తున్న మాజీమంత్రి పరిటాల సునీత, కెసి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు

జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ కెసి.నారాయణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మొదటగా కుటుంబ సభ్యులు కేసీ మారుతీప్రసాద్, కేసీ హరి నివాళు లర్పించి ఆయన ఆశయ సాధనకు ముందుకు కొనసాగించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అలాగే మాజీ మంత్రి పరిటాల సునీత, స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, తదితరులు కెసి నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మీయులు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, టిడిపి కార్యకర్తలు, యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, బాంబే డయింగ్ నాగన్న, పెరుమాళ్ల జీవానందరెడ్డి, హరినాథ్‌గౌడ్, వెంకటశివుడు యాదవ్, డాక్టర్ హిమబిందు, వైసిపి నాయకులు గాది లింగేశ్వరబాబు, పామిడి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా, మార్కెట్ మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌చౌదరి, మున్సిపల్ కౌన్సిలర్లు, శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్, శంకరానందగిరి స్వామి జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

24న కలెక్టరేట్ ఎదుట ధర్నా

శింగనమల : జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ఈనెల 24న సోమవారం కలెక్టరేట్ ఎదట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కావున సర్పంచులు, పంచాయత్ రాజ్ ఛాంబర్ సభ్యులు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సమాజం సిగ్గుపడేలా మణిపూర్ ఘటన

ప్రజాశక్తి-తాడిపత్రి

జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా నాయకురాళ్లు, సిఐటియు నాయకులు, మహిళలు

మణిపూర్ రాష్ట్రంలో నగ్నంగా మహిళలను ఊరేగించడంతోపాటు అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఐద్వా, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు నుంచి అశోక్ పిల్లర్ వరకూ సిఐటియు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదంతో వ్యవహరిస్తోందన్నారు. ఇట్లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా మానవ మృగాలకు మరణ శిక్ష విధించడంతోపాటు మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు నాగేశ్వరమ్మ, రమాదేవి, కవితమ్మ, మహిళా సభ్యులు సంధ్యాబాయి, రాణి, సిఐటియు నాయకులు హనుమంతురెడ్డి, అంజి, వన్నూరప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్న ఊరేగించడంతోపాటు అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సమాఖ్య మండల కార్యదర్శి శాంత కుమారి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఓబులాపురం గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ ఘటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, మణిపూర్ సిఎం బిరేన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు సత్యనారాయణమ్మ, రమాదేవి, అశ్వర్థమ్మ, కుళ్లాయమ్మ, నారాయణమ్మ, ఉమాదేవి, జె.నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్న ఊరేగించడంతోపాటు అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. వెంటనే ఆ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన సిపిఐ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు చిరంజీవి, తోపుడు బండ్ల యూనియన్ నాయకులు గంగాధర్, చెన్నారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచారాలు, హత్యలు హేయమైన చర్య అని సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు అన్నారు. మణిపూర్ ఘటనలను నిరసిస్తూ సంచార జాతుల మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరాదేవి మాట్లాడుతూ మణిపూర్‌లో అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు జానకి, రత్న, సుంకర గోవిందమ్మ, రాజమ్మ, శివమ్మ, రాధ, సుమిత్ర, భువనేశ్వరి, అంజలి, స్వాతి, సునీత, నరసమ్మ, నాయకులు సుబ్బయ్య, క్రిష్ణ, నారాయణ, జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

నాడునేడు పనులను పరిశీలిస్తున్న అధికారులు

కుందుర్పి : మండల కేంద్రంలోని మండల పరిషత్, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలతో పాటు అంబేద్కర్ కాలనీ ఉన్న సౌత్ స్కూల్‌లో నాడు-నేడు పథకం కింద చేపట్టిన పనులను మండల విద్యాశాఖ అధికారులు ఓబులపతి, తిప్పేస్వామి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులుతో విద్యాబోధనపై ఆరాతీశారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించి విద్యా కమిటీ ఛైర్మన్ వరలక్ష్మి నాగేంద్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల విద్యార్థులకు సెమిస్టర్-2 పుస్తకాలను పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిచి నాణ్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Prl. Junior Civil judge: Ananthapuramu
O.S.No:1687/2022
Between:
Shaik Riaz Ahmed ...Plaintiff
And
Smt.Shaik Shabana Begum ...Defendant
NOTICE TO DEFENDANT
To
Smt. Shaik Shabana Begum W/o Shaik Riaz Ahmed D/o Late Shaik Abdul Jabbar Saheb, R/of 7/1753, Opp: Madeena Bharat Gas Gowdown, Asha Nagar, Anantapuramu Road, Gooty, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 17-08-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
S.Mahaboob Basha, R.Subbe Naik, A.Fayaz Advocates Ananthapuramu, Cell: 9014440078.

In the Court of the Ist Addl. Junior Civil judge: Ananthapuramu
O.S.No:994/2022
Between:
S.Rama Lakshmamma ...Plaintiff
And
Polimeru Narasimha Reddy ...Defendant
NOTICE TO DEFENDANT
To
Polimeru Narasimha Reddy S/o P.Hanumantha Reddy, Real Estate Business, R/of D.No.4/24, Ankampeta, Garladinne (M), Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 08-08-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఆలూరు రాఘవేంద్ర, జి.రామకిషోర్ రెడ్డి అడ్వకేట్స్, అనంతపురం, సెల్: 9440181500.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.No.19/2018 O.S.172/2015
Between:
ఎ.చిన్నసత్యనారాయణ ...డిక్రీహోల్డర్
V/s
కె.హేమలత ...జడ్జిమెంటు డెట్టారు
వేలము ప్రకటన
డిక్రీహోల్డరుకు రావలసిన ఇ.పి. మొత్తము వసూలు చేయుటకు జడ్జిమెంటు డెట్టారుకు చెందిన షెడ్యూలు ఆస్థిని పై కోర్టు యందు 01-08-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల లోపు బహిరంగముగా వేలము వేయబడును. కొనదలచినవారు కోర్టువారి షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
షెడ్యూలు:
అనంతపురము రి॥డి గుత్తి సబ్‌॥రి॥డి॥కు చెందిన గుత్తి మున్సిపాలిటీలోని యిల్లు స్థలము.
బాబు సర్వేనెం. విస్తీర్ణము
స॥పుంజి 492-బి1 ఎ4-46 సెంట్లు పైకి
స్థలము కొలతలు: తూర్పు-పడమర:66 అడుగులు, ఉత్తరము-దక్షిణము:66 అడుగులు.
ఇందులకు చెక్కుబంది:
తూర్పు:ఓబులేశు యిల్లు, పడమర:చక్రాల రమణక్కీ స్థలము, ఉత్తరము:ద.మ.రైల్వే వారి స్థలము, దక్షిణము:కొజ్జేపల్లి వెంకటేశు భూమి
D.Hr విలువ:రూ.4,00,000/-
అమీనా విలువ:రూ:15,00,000/-
(కోర్టువారి ఆదేశాల మేరకు)
ఎస్.జాకీర్ హుసేన్, D.Hr వకీలు గుత్తి.

ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి-గార్లదిన్నె

వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈనెల 24న స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు ఎఎస్ఐ శంకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునేవారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కోరారు.

చేసింది చెప్పలేకే.. వ్యక్తిగత విమర్శలు

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం

మహిళలతో మాట్లాడుతున్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

సిఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసింది ఏమీ చెప్పుకోలేకనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఎద్దేవా చేశారు. శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ వాలంటీర్ల వ్యవస్థలోని అవకతవకలపై మాట్లాడితే జగన్‌రెడ్డి మూడు పెళ్లిళ్లపై మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. సామాజిక సమస్యలపై అవగాహన లేని సిఎం వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. వారాహి యాత్రకు ప్రజల నుంచి వస్తున్న జనాదరణను చూసి ఓర్చుకోలేని జగన్‌కు మతిస్థిమితం కోల్పోయారన్నారు. అందుకే పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ముఖ్యమంత్రి కాకముందు కలకత్తా, బెంగళూరులో రాసలీలలు చేసిన విషయం నిజం కాదా.. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ బటన్ నొక్కడం మానివేసి జవాబుదారి తనంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఈశ్వర్, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నాగేంద్ర, కిరణ్, సిద్ధు, జయమ్మ, తాతయ్య, ఆదినారాయణ, రాజా, తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి పూర్వ వైభవం తెద్దాం

ప్రజాశక్తి-బెలుగుప్ప

మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున

2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకులు కలిసికట్టుగా పని చేసి టిడిపికి పూర్వ వైభవం తీసుకొద్దామని టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని యలగలవంక గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సురేష్ వ్యవసాయ తోటలో మండల టిడిపి నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి నాయకులు అక్రమ మార్గాల్లో లబ్ధి పొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి వైసిపి నాయకులు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు వాటిని తిప్పికొట్టేందుకు టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద తిప్పయ్య, వైస్ ఎంపిపి దుద్దేకుంట తిమ్మప్ప, త్రివేదినాయుడు, జీడిపల్లి సర్పంచి వెంకటనాయుడు, అశోక్, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, అర్జున్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆవులన్న సర్పంచి రామ్మోహన్‌చౌదరి, రామసాగరం అశోక్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలో పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

అనంతపురం : సెంట్రల్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ కార్యాలయంలో 'భారతదేశంలో డిజిటల్, విఘాతం కలిగించే సాంకేతికతలు..అవకాశాలు, సవాళ్లు' అనే పుస్తకాన్ని వైస్-ఛాన్సలర్ ఎస్.ఎ.కోరి శనివారం విడుదల చేశారు. ఈ పుస్తకానికి లెఫ్టినెంట్ డా.జి.రంగనాథం, ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) వాణిజ్యం, నిర్వహణ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపాదకత్వం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఏసీఆర్ దివాకర్‌రెడ్డి, అధ్యాపకులు లెఫ్టినెంట్ డా.జి.రంగనాథం, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ యు.ప్రభాకర్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

హనిమిరెడ్డిపల్లి చౌకదుకాణం పరిశీలన

దుకాణ పరిశీలనకు వస్తున్న అరుణ్‌కుమార్

బెలుగుప్ప : మండల పరిధిలోని హనిమిరెడ్డిపల్లిని చౌక దుకాణాన్ని సిపిల్ సప్లయ్ కమిషనర్ అరుణ్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని రబియాబీ నిర్వహిస్తున్న చౌకదుకాణం 33ని తనిఖీ చేసి స్టాకు, రిజిస్ట్రర్లను పరిశీలించారు. అదేవిధంగా లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందజేస్తున్నారా.. లేదా.. అని ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నిశాంత్‌రెడ్డి, డిఎస్ఒ శోభారాణీ, తహశీల్దార్ ఓబులేసు, సర్పంచి మారుతమ్మ, హనిమిరెడ్డిపల్లి ప్రజలు పాల్గొన్నారు

ఘనంగా ఎస్ఆర్ఐటి స్నాతకోత్సవం

విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న అతిథులు

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని రోటరీపురం దగ్గర ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల తొలి స్నాతకోత్సవాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎపిఎస్‌సిహెచ్ ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, జెఎన్‌టియు విసి రంగజనార్ధన, డాక్టర్ ఈఎస్ చక్రవర్తి, ఎస్ఆర్ఐటి కళాశాల అధినేత ఆలూరు సాంబశివారెడ్డి ప్రారంభించారు. అటానమస్ అయిన తర్వాత మొదట గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన 433 మంది పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేశారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

మొక్క నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

గుత్తి : మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రధానోపాధ్యాయుడు సుభాన్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. చెట్ల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. విద్యార్థులు పరిసరాలు పచ్చదనం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయకర్త, ఉపాధ్యాయుడు బి.శామ్యూల్ ప్రతాప్, ఉపాధ్యాయులు దేశాయి నాగరాజు, కె.శేషాద్రి, ఎ.శ్రీనివాసులు, రఘువీరా లింగన్న, మల్లికార్జున, హెచ్.పులికొండ, అన్వర్ ఖాన్, సుధారాణి, సరిత, పీడీ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్జీవో భవన్ నూతన కాంప్లెక్స్ ప్రారంభం

అనంతపురం కలెక్టరేట్ : ఎపి ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎన్జీఓ భవన్ నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎన్జీఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా అధ్యక్షులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎన్జీఓ భవన్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, పధాన కార్యదర్శి కర్నాటి వెంకట శివారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇకెవైసి చేయించుకోండి

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రవి

గార్లదిన్నె : పిఎం కిసాన్ కోసం రైతులందరూ ఇకెవైసి చేయించుకోవాలని అనంతపురం వ్యవసాయ సంచాలకులు రవి సూచించారు. శనివారం మండల పరిధిలోని మర్తాడు ఆర్‌బికె కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ మండలంలో 986 మంది రైతులు ఇకెవైసి చేయించుకోలేదన్నారు. దీంతో పిఎం కిసాన్ పెండింగ్‌లో ఉందన్నారు. అలాంటి రైతులు ఈనెల 24వతేదీలోపు ఇకెవైసి చేయించుకోవాలన్నారు. అదేవిధంగా వేరుశనగ సాగు చేసి రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి సూచించారు. వేరుశనగతో పాటు అంతర పంటలుగా కంది, అలసంద, ఆముదం వంటి పంటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ నరేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

యాచకురాలికి ఆధార్, రేషన్‌కార్డులు

రాయదుర్గం : పట్టణంలోని వీధుల్లో భిక్షం ఎత్తుకని జీవించే ఓ యాచకురాలికి స్థానిక వాలంటీర్ లీలావతి ఆధార్, రేషన్‌కార్డులను మంజూరు చేయించారు. అరవ గంగమ్మ అనే వృద్ధురాలు భిక్షం ఎత్తుకుని జీవించేది. అయితే ఆమెకు ఆధార్ కార్డుగానీ, రేషన్‌కార్డుగానీ ఉండేది కావు. ఈ పరిస్థితిలో పట్టణంలోని 29వ వార్డుకు చెందిన వాలంటీర్ లీలావతి స్పందించి గంగమ్మ పరిస్థితిని విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. విప్ ఆదేశాల మేరకు అధికారులు గంగమ్మకు ఆధార్, రేషన్ కార్డులు మంజూరు చేశారు.

ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయం ఇవ్వాలి

ఆత్మకూరు : ఎకరాకు రూ.10వేలు పెట్టబడి సాయం అందజేసి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం కార్యవర్గ సభ్యుడు నీళ్లపాల రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పంటల బీమాలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అన్యాయాన్ని ఖండిస్తూ ఈనెల 24న కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు ముత్యాలు, హనుమన్న, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం పరిశీలన

గాండ్లపెంట : స్థానిక గ్రంథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠకుల హాజరు, పుస్తకాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన పుస్తకాలు, దినపత్రికలు అందుబాటు లో ఉంచాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పర్వీన్‌బాను, పాఠకులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయురాలికి సన్మానం

లేపాక్షి : మండలం పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ గ్రామస్తులకు పేరుపేరునా ధన్యవాదాలు. అక్కడ ఎనిమిదేళ్ల పనిచేసిన తన పట్ల ఎంత గౌరవం చూపించిన తీరు మరువలేనిది ఈరోజు గ్రామస్తులు ప్రాథమిక పాఠశాలకు పిలిపించి సన్మానించడం పట్ల కతజ్ఞతలు, సర్పంచ్ నాగేంద్రకు విద్యార్థులు తల్లిదండ్రులు మిడ్ డే మీల్స్ ఏజెన్సీ నిర్వాహకులు ఉపాధ్యాయులు ప్రజలు ప్రజల అభిమానాన్ని ఎప్పటికీ మరువను కతజ్ఞులు తెలియజేసిన సుధా ఎస్జీ టీచర్ ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే

కొత్తచెరువు రూరల్ : భవిష్యత్తు తరాల కోసం నేటి విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రముఖ భూమిక పోషించాలని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు సూచించారు. మండల పరిధిలోని తలమర్ల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థి బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేసిన వారవుతారని తెలిపారు. అనంతరం ఆయన్ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

24న ధర్నాను జయప్రదం చేయండి

ధర్మవరం టౌన్ : ఎపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ నెల 24వ తేదీ కలెక్టరేట్ ముందు చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి రమణ పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరాకి రూ. 10వేల సాగు సాయం, రుణ విముక్తి చట్టం, రైతుల పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగించరాదని, 50 ఏళ్ల నిండిన రైతుకు రూ. 10వేల పింఛన్, ఉపాధి హామీ వ్యవసాయానికి అనుసంధానం, తదితర డిమాండ్లతో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

గాండ్లపెంట : స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం డిఎస్పి ఎం.శ్రీలత సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాల్లో గట్టి నిఘా ఉంచాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఎస్ఐ బి.మల్లికార్జునరెడ్డికి సూచించారు. కార్యక్రమంలో జమేదార్లు రామయ్య, శ్రీనివాసులు. సిబ్బంది నాగరాజు, భాస్కర్, రాజు, బాలాజీనాయక్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే మంచి భవిష్యత్తు

పెనుకొండ : పట్టణంలోని శ్రీసత్య సాయి డిగ్రీ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డే ఘనంగా జరిగింది. తొలుత సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని హితబోధ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అశోక్‌కుమార్, అధ్యాపకులు వినోద్, సంధ్య, నవీన్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విరివిగా చెట్లు పెంచడమే గ్రీన్ భారత్ లక్ష్యం

పుట్టపర్తి రూరల్ : జిల్లా వ్యాప్తంగా బంజరు భూములు, కొండ, గుట్టల్లో విరివిగా చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడటమే గ్రీన్ భారత్ ముఖ్య ఉద్దేశమని సంస్థ అధ్యక్షులు రెడ్డివారి శంకరనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పదేళ్లలో ప్రకతి వ్యవసాయంపై మరో హరిత విప్లవం తీసుకురావడం, ప్రతి రైతును ఆదుకోవడం గ్రీన్ భారత్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ప్రజలకు చేరువగా సంక్షేమ ఫలాలు

'జగనన్న సురక్ష'లో నాయకులు

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం మాత్రం వైసిపిదే అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని గాంధీనగర్, బిడ్డప్పనగర్, ఆదర్శనగర్, నారాయణపురం, రుద్రంపేటలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయన్నారు. అర్హత ఉండి వివిధ కారణాలతో రాకపోతే మళ్లీ వాటిని సరిదిద్ది పథకాల ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం కోసమే 'జగనన్న సురక్ష' క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు, కార్పొరేటర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గం : మండలంలోని టి.వీరాపురం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, జడ్‌పిటిసి మల్లికార్జున, సర్పంచి ఓబుళమ్మ, ఎంపిటిసి రాజమ్మ, నాయకులు అంజినేయులు, శివారెడ్డి, సచివాలయ కన్వీనర్ రఘు, సచివాలయ మండల కన్వీనర్ మురహరి, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంతోపాటు గూగూడు సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న పలువురికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు మనీల సుప్రియ, రమణకుమారి, ఎంపిడిఒ పి.దివాకర్, తహశీల్దార్ సురేష్‌బాబు, ఇఒఆర్‌డి జి.లక్ష్మీనరసింహా, ఆర్ఐ జ్యోతిరాణి, పంచాయతీ కార్యదర్శులు అశ్వర్థనాయుడు, ఆనంద రాఘవ, శ్రీనివాసులు, ఉప సర్పంచి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని వెల్లుట్ల, మడుగుపల్లి గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ యోగానందరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, ఆర్ఐ కిష్టప్ప పాల్గొన్నారు.

గుత్తి : ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు లభిస్తున్నాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, కమిషనర్ జి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, కౌన్సిలర్ షేక్ నజీర్, మున్సిపల్ మేనేజర్ మురళీధర్, ఎఇ సాయినాథ్‌బాబు, ఆర్‌ఐలు రామాంజనేయులు, షేక్షావలి, వైసిపి నాయకులు అశ్వ చిన్న మారెన్న, ఎ.దస్తగిరి, ఎం.రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం అని ఎంపిడిఒ నిర్మలాకుమారి తెలిపారు. శనివారం మండల పరిధిలోని తరిమెల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పెద్దిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎఒ అన్వేష్‌కుమార్, సర్పంచి ఓబులేసు, ఎంపిటిసిలు ఎన్‌వి.నారాయణ, విఆర్‌ఒ నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జగనన్న సురక్ష' గ్రామ సభలకు విశేష ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తవలంమర్రి గ్రామ సచివాలయంలో శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మీ ఇంటి వద్దకే వచ్చి 11 రకాలు సేవలను ఉచితంగా అందిస్తారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, లక్ష్మీపతియాదవ్, మాజీ సర్పంచి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే మండల పరిధిలోని కొండకుమర్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందాయా అని ఆరా తీశారు. అలాగే వారి సమస్యలు తెలుసుకొని సాధ్యమైన వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథ్ రెడ్డి, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, ఎంపిపి పర్వీన్‌బాను, మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాసులు, సర్పంచులు గోవిందు, వెంకటరమణ, జగన్మోహన్‌చౌదరి, రామచంద్రారెడ్డి, అల్లపల్లి శ్రావణి, రంగారెడ్డి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షామీర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఎంపిడిఒ అంజనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం అధికారులు రెడ్స్ సంస్థ సభ్యులతో కలిసి బాల్య వివాహం చేయ డం వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి వెంకట నారాయణ, సర్పంచి భాస్కర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, వైసిపి నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తప్పెటవారిపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో నిర్వహించిన 'జగనన్న సురక్ష' గ్రామసభల్లో తహశీల్దార్ నాగేంద్ర, ఎంపిడిఒ విజయలక్ష్మి, ఈఓఆర్‌డీ ఖాదర్‌బాషా, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి , వెంకటకృష్ణారెడ్డి, వెంగముని, గంగిరెడ్డి, కిష్ట, చంద్ర, రామచంద్ర, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సిరిగారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపిటిసి గంగులప్పకు రూ. 15వేలు అందజేశారు.

బత్తలపల్లి : ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మేలు చేయాలన్న దృఢ సంకల్పంతో సిఎం జగన్ 'జగనన్న సురక్ష'కు శ్రీకారం చుట్టారని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని పోట్లమర్రి గ్రామ సచివాలయంలో సర్పంచ్ అక్కిం డామోదర్ అధ్యక్షతన 'జగనన్న సురక్ష' గ్రామసభ నిర్వహించా రు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ సౌజన్యరుమారి, ఈఓఆర్‌డి దివాకర్, సిఎస్‌డిటి శారద, ఎంపిటిసి తప్పెట ఆంజనేయులు, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి హాజరై ప్రజలకు వివిధ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఈశ్వరయ్య, ప్రకాష్, ఉప సర్పంచి కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు చంద్రమోహన్, కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : 'జగనన్న సురక్ష'లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని డిఎల్‌డిఓ శివారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మీర్జాపురం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీ ల్దార్ స్వాతి, ఎఓ నటరాజు, ఎపిఒ నాగిరెడ్డి, హౌసింగ్ ఎఇ రమణారెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, సర్పంచి చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : 'జగనన్న సురక్ష' ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంపిపి ఎవి.రమణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాస్, ఎంపిడిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, వైస్ ఎంపిపి హనుమంతరెడ్డి పాల్గొని వంద మందికి పైగా ధ్రువత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక 'జగనన్న సురక్ష' కార్యక్రమమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేష్, రాయపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఎర్రగుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్సికె పురం, పార్థసారథినగర్ ప్రజలకు, శ్రీనివాస కళ్యాణ మండపంలో రాంనగర్, తారకరామాపురం ప్రజల కోసం 'జగనన్న సురక్ష' సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి కౌన్సిలర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలే కాకుండా ప్రజల సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం వారు 4,694 సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్, టిపిఆర్ఓ సుబ్బరాయుడు, వార్డు కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

లేపాక్షి : 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సిఎం జగన్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికవేణు పేర్కొన్నారు. సర్పంచి నందిని ఆధ్వర్యంలో ఎంపిపి వెంకటరత్నమ్మ అధ్యక్షతన చోళసముద్రంలో నిర్వహించిన గ్రామసభలో దీపికవేణు ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల పరిధిలోని వీరాపురంలో సర్పంచి లక్ష్మీపతిరెడ్డి అధ్యక్షతన 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపిపి పురుషోత్తమరెడ్డి పాల్గొని ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ మురళీ, వైసిపి నాయకులు రామకృష్ణా రెడ్డి, సుర్యనారాయణ, శంకర్‌రెడ్డి, హరి, సుధాకర్, శెట్టిపల్లి రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటరు జాబితా పరిశీలన

పుట్టపర్తి రూరల్ : నెల రోజుల పాటు ఇంటింటా ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో బూత్ స్థాయి అధికారుల చేత ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన సర్వే నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, శాస్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి షబ్నం, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కె.నరసింహులు, వీఆర్వోలు, సచివాలయం మహిళా పోలీసు పాల్గొన్నారు.

మండల పరిషత్ పరిపాలనాధికారి నియామకం

ప్రజాశక్తి-మడకశిర

రొళ్ల మండల పరిషత్ పరిపాలన అధికారిగా ప్రసాద్‌ను జిల్లా పరిషత్ అధికారులు నియమించారు. పెనుకొండ పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రసాద్‌ను పదోన్నతి ఇక్కడికి బదిలీ చేశారు. ఈయన గతంలో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామికి పిఎగా పనిచేశారు. పదోన్నతి పొందిన ప్రసాదకు జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరిజమ్మ నియామక పత్రాలు అందజేశారు.